తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

22 ఆగస్టు 2025

పేజీలు : 8

Follow :







## 24న జనహిత పాదయాత్రను

# విజయవంతం చేయండి

- నాయకోవిదుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభలో కూర్చుంటే రాజ్యాంగం పరిరక్షించబడుతుంది
- కొంత మంది కృతిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు
- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుని సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం
- ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్
- ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమం అభివృద్ధి చేసి చూపించింది
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి):** 24న గంగాధర మండలంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ఉంటుందని ప్రతీ ఒక్కరూ అందులో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయం లో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనహిత పాదయాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళు ్తన్నామన్నారు. తెలంగాణ బిడ్డగా రాజ్యాంగంలో అపార అనుభవం ఉండి, పేద గ్రామీణ వ్యవసాయం కుటుంబం నుండి వచ్చి హైకోర్టు , సుప్రీం కోర్టు జడ్జిగా చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి నాయకోవిదుడు.. ఆయన రాజ్యసభలో

మిగతా 9లో

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా

## చర్యలు తీసుకోవాలి

వార్త 9లో

## ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం

- ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు
- భూ సమస్యల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి)** భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారంఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.వాటిలో 1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్ 2. భూ విస్తీర్ణ సవరణ 3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్ 4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ 5.పెండింగ్ మ్యూటేషన్ 6. పెండింగ్ సక్సేషన్,7.నాలా 8. కోర్ట్ కేసు పిపిబి మరియు 9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్మూర్‌లో ఏసీబీ దాడి

- రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఎంవిఐ వివేకానంద రెడ్డి..
- వివరాలు వెల్లడించిన బీఎస్పీ ఏసీబీ రాజశేఖర్ గౌడ్..



**ఆర్మూర్, ఆగస్టు 21 (జనంసాక్షి):** ఆర్మూర్ లో ఏసీబీ దాడి ఒక్కసారిగా హడలెత్తిం చింది. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రం వివేకానంద రెడ్డి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే..వాహనాల రిజిస్ట్రేషన్,లైసెన్స్‌ల పునరుద్ధరణ,లెర్నింగ్ లైసెన్స్ అధికారికంగా సహాయం అందించడమే కాకుండా ఎలాంటి ఫైల్ పెండింగ్ లు ఉండకుండా చూసేందుకు ఓ వ్యక్తి నుండి వ్యక్తిగత సహాయకుడి నెల్లి తిరుపతి( ఎ2) సహాయంతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి(ఎ 1) 25 వేల లంచాన్ని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో సదురు వ్యక్తి లంచం అడిగిన మొత్తాన్ని చెల్లించలేక ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ డిఎస్పి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు గురువారం పన్నిన వలలో 25 వేల లంచం సొమ్ముతో వారు ఇరువురు పట్టుబడ్డారు. పట్టుబడ్డ ఇరువురిని ఏసీబీ అధికారులు అరెస్టు చేసి హైదరాబాద్ నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నట్లు,పూర్తి విచారణ కొనసాగిస్తామని తెలిపారు.

# కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు

- కార్యకర్తలను గెలిపించే బాధ్యత మాది
- వచ్చే ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి
- త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ
- బీజేపీ,బిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం




**వేములవాడ (జనంసాక్షి):** కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందనిరానున్న ఎన్నికల్లో కార్యకర్తలను సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా గెలిపించే బాధ్యత తమదేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అద్దంకి దయాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ ప్రసంగాన్ని వీక్షించారు.అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.యూరియా పై కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి కావాలనే బదనం చేస్తున్నారని 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీస సోయి లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.యూరియా సరఫరా కేంద్రం పరిధిలోకి వస్తుందని కానీ కేటీఆర్ బిజెపి పై ఎలాంటి ఆరోపణలు చేయకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బధనం చేస్తున్నారని, నిన్న మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపికే సపోర్ట్ చేస్తా

మిగతా 9లో

## మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వా మి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారుఆలయ అర్చకులు ఉదయం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి అభిషేకములు,శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలితా సహస్రనామ పూజలు పరివార దేవదార్చనలు వేదమ ంత్రాలతో నిర్వహించారు.శ్రావణమాసం ముగింపు సందర్భ ంగా అద్దాల మండపంలో రుద్ర హవనం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని వేదమంత్రాలతో నిర్వహి ంచారు.సాయంత్రం మహాలిం గార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాబాయి, సూపర్డెంట్ శ్రీనివాస్ శర్మ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలతోనే పయనం:ప్రజల కోసమే జీవనం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి)**ప్రతి రోజూ ప్రజల కోసం పరితపించే నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.ఉదయం మొదలయినప్పటి నుంచి విరామం ఎరుగని నడక,అనునిత్యం ప్రజా క్షేత్రంలో ప్రజల సమస్యల కోసం పరితపించే నాయకుడుఅందుకే ప్రజలు అం టుంటారు "ఆది"కి ఆదివారమే లేదంటా రు.ఆయన గెలిచిన 18 నెలల్లోనే ఏకంగా 1 లక్షా 200 కిలోమీటర్లు ప్రజా సేవ కోసం పయనం చేశాడు.ఇది సాధారణ నాయకుడి కథ కాదు,ఇది ప్రజల కోసం శ్రమించే నిజమైన ప్రజానాయకుడి ప్రయాణం సాధార ణంగా ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకుంటేనే చాలు, కొన్ని నెలల్లోనే ప్రజలకు దూరమ వుతారు. ఇంక కొందరు పట్నంలో ఉండ టానికి ఇష్టపడుతూ నియోజకవర్గ ప్రజలను ఆడప దడప కలుస్తూ ఉంటారు.ఎన్నికల సమయంలో చూపిన తపన ఆయనలో ఉంది.ప్రతి రోజూ ప్ర జల మధ్యే ఉంటూ వారి సమస్యలు వింటూ, వా టికి పరిష్కారాలు చూపి స్తూ, గ్రామాలు, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అందరితో కలి సే నాయకత్వం ఆయా నది విరామం లేని వృత్తి జీవితం, నిరంతర ప్రజా పరిచయం, విశ్రాంతి లేని ప్రజాసేవ ఆయనలో నిత్యజీవితంలో భాగంగా మారాయి.ప్రజలే దేవుళ్లు అన్న విలువను నమ్మి, వారి కష్టాలను తనవిగా భావిస్తూ, ప్రజల ఇంటిచేరువలో అడుగుపెట్టి వారి మధ్యే జీవించే నాయకుడుగా రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా మరింత బాధ్యతతో తన పాత్రను నిర్వహిస్తున్నారు.ఇలాంటి నాయ కులు రాజకీయాల్లో ఉన్నప్పుడు, ప్రజా స్వామ్యం పటిష్టంగా ఉంటుంది. ప్రజల పట్ల ఆయన చూపే అపారమైన నిబద్ధతకు, గతంలో ఎమ్మెల్యేను కలవాలంటే ఎక్కడ ఉంటాడో కూడా తెలియని పరిస్థితి నుండి నేడు ఎమ్మెల్యేనే తమ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకోవడం పట్ల ఒకింత ప్రజలే ఆయన పట్ల మంత్రముగ్ధులు అవుతున్నారు.

## సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే సదస్సును విజయవంతం చేయండి

### ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షులు బి.అశోక్



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 21 (జనంసాక్షి) :** కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షులు బి.అశోక్‌లు పిలుపునిచ్చారు. గురువారం కాలనీ ఆర్జీ-2, 3, డివిజన్లో పరిధిలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మి కుల సెక్షన్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సుమారు 30వేల మంది కాంటాక్ట్ కార్మికులకు 2013 సంవత్సరంలో హైపవర్ కమిటీ వేతనాలు ఇస్తామని, అగ్రిమెంట్ జరిగిందని, దాని అమలుకు సింగరేణి యాజమాన్యం పూనుకోవడం లేదన్నారు, వెంటనే హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయా లని డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడికి గురవు తున్నారని కాంట్రాక్ట్ కార్మికులం దరికీ హై పవర్ వేతనాలు,చట్టబద్ధ హక్కులు, సౌక ర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, సింగరేణిలో వచ్చే లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు 15 శాతం లాభాలవాట ఇవ్వా లని అన్నారు. ఐఎఫ్‌టీయు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సును కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయా ల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు పి లింగయ్య, బొంతల రాజేశం, పి. రమేష్, జి. లింగయ్య, పి. రాజనర్సు, పి. సంపత్, ఎస్ సతీష్, ఎస్కే ఇమామ్, రాజమౌళి, నర్సింగు, ఆవునూరి వెంకటస్వామి, ఇరుగురాల మల్లేష్, ఆవునూరు సుగుణ, రామగిరి పద్మ ,సులోచన, బండి ఎల్లక్క, పెద్ద పద్మ, కమల, చింతల శారద, రమేష్, హరిబాబు, ఇరుగురాళ్ల శంకర్, పోచక్క, చిన్న సుగుణ, వడ్లకొండ గంగవ్వ. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన రుద్రవరం సింగిల్ విండో చైర్మన్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి)**వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేగులపాటి కృష్ణదేవరావు మాట్లాడుతూ గతంలో వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలిచినవారు కనీసం చూద్దామంటే కనిపించలేదన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన నెరవేరుస్తూ ముందుకు పోతానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి,అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, కాంగ్రెస్ నాయకులు గాలిపెల్లి స్వామి గౌడ్, రామ్రెడ్డి, కత్తి కనకయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లకు రూ. 50.95 కోట్ల రుణాలిచ్చాం

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్ది దారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తు న్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే గృహ నిర్మాణ పనులు ప్రారంభించే ందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ది దారులైన మహిళా స్వయం సహా యక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 4348 మంది లబ్దిదారులకు రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 3916 మంది లబ్దిదారులకు రూ. 46.59 కోట్లు, మెప్మా ద్వారా 432 మందికి రూ. 4.36 కోట్లు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం మంజూరు చేశామని తెలిపారు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా మరింత విరివిగా రుణాలు అందించడం జరుగుతుందని, లబ్దిదారులు అందరూ వెంటనే ఇంటి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హితవు పలికారు.

## ఆఫర్ పేరిట హంగామా




- ఇన్స్టాగ్రామ్ లో వైరల్. బారుగా తీరిన జనం
- పోలీసుల అదుపులో స్టోర్ నిర్వాహకుడు

**ఆర్మూర్, ఆగస్టు 21 (జనంసాక్షి):**మన ఫంకీ బాయ్స్ స్టోర్ ఆఫర్ నెట్టింట వైరల్ కావడంతో ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జనాలు హంగామా చేశారు.స్టోర్ నిర్వహ కుడు రూ.10 షర్ట్,రూ.10 ప్యాంట్ కేవలం గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గంటపాటు ఉంటుందని కొద్ది రోజుల క్రితం ఇన్స్టాగ్రామ్ లో పెట్టాడు.అది కాస్త ఇన్స్టాగ్రామ్ లో వైరల్ గా మారింది.దీంతో ఉదయం నుండే యు వత, మహిళలు,పెద్దలు తేడా లేకుండా అంబేద్కర్ చౌరస్తా వద్ద గల స్టోర్ వద్దకు తరలివచ్చారు.ఆర్ కే కాంప్లెక్స్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సుమారు 200 మంది పైగా జనాలు స్టోర్ వద్ద బారులు తీరారు.స్టోర్ నిర్వాహకుడు సరైన సమయానికి తెరిచి ఉంటే తోపులాట జరిగేది. ఈ విషయం తెలుసుకున్న సిఐ సత్యనారాయణ గౌడ్ ఒకే దగ్గర గుమిగూడిన జనాన్ని చెల్లాచెదురు చేయించారు. స్వల్ప ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు తమ లాఠీలకు పని చెప్పారు.స్టోర్ దుకాణ సముదాయానికి తాళం పోలీసులు తాళం వేశారు.స్టోర్ నిర్వాహక యజమానిని,పలువురిని పోలీస్ స్టేషన్ కి తరలించారు.స్టోర్ నిర్వాహకుడు పై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ సత్యనారాయణ గౌడ్ వివరాలను వెల్లడించారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 21(జనంసాక్షి)** : గురువారం,సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి మానసిక వికలాంగుల పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లాసీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ సురేష్ రెడ్డి,నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, పెద్దపల్లి నియోజక వర్గంలో జి ఎస్ ఆర్,యువసేన ద్వారా గత 12 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు, భవిష్యత్తులో సురేష్ రెడ్డి కి భగవంతుడు ఆయురా రోగ్యాలు ఇవ్వాలని, ప్రజాసేవలో ఇంకా నిత్యం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు అల్లంకిరాజన్న, వెగోళం శ్రీనివాస్,కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్ ,మల్కా భాగ్యలక్ష్మి, ఇగురం రామస్వామి, శేఖర్ మాస్టర్, చిట్టవేని సదయ్య, కనుకుంట్ల జోగేందర్, కొమ్మిడి కుమార్ రెడ్డి, నర్సిగోజు రమేష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెంగాని కుమార్,నారగొని సాయి కిరణ్, అప్పని సురేష్, మైదామెషెట్టి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన గర్రెపల్లీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్



సుల్తానాబాద్,ఆగస్టు 21(జనంసాక్షి) : మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డ్ బల్బీర్ కౌర్ కు తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేశారు.తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో గోల్డి బల్బీర్ కౌరుకు డాక్టరేట్ ప్రధానం చేసింది కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆమె " ద ఇమేజ్ ఆఫ్ న్యూ ఉమెన్ స్టడీ ఆఫ్ శోభిడే సెలెక్ట్ నావెల్స్ " అనే అంశంపై పరిశోధన సమర్పించారు. ఈ ఘనతను పురస్కరించుకొని గర్రెపల్లి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ గోల్డి బల్బీర్ కౌర్ ను ఘనంగా సన్మానించారు.

## 18వ డివిజన్‌లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 21 (జనంసాక్షి) :** రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ ఏరియా హనుమాన్ నగర్లో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గురువారం డివిజన్‌లో రేషన్‌కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. గత పది సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ గుండేటి మార్క రాజు,దేవనపల్లిచక్రపాణి, రేషన్‌షాప్‌డీలర్‌బండారిరాయమల్లు తదితర లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్‌చే గురుకుల కళాశాలకు కుర్చీలు అందజేత




**సుల్తానాబాద్,ఆగస్టు 21(జనంసాక్షి)** : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో శుక్రవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విజ్ఞప్తి మేరకు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు లు తమ సొంత ఖర్చులతో 15 కుర్చీలను ఉపాధ్యాయుల సౌకర్యార్థం క్లబ్ ప్రతినిధులతో కలిసి కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల పాటు దేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భరతమాత దాస్య శృంఖలాలకు విమోచన కలిగించిన ఆగస్టు 15, 1947 వ సంవత్సరం నుండి భారత ప్రభుత్వం దేశ స్వాతంత్ర్య సముపార్జనకు అహర్నిశలు కృషి చేసిన త్యాగమూర్తుల స్ఫూర్తిని స్మరించుకుంటూ, ప్రతి ఏటా ఆగస్టు 15న దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కార్యాలయాలలో దేశ సమగ్రత, ఐక్యమత్యాన్ని చాటుతూ.. మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు క్లబ్ ప్రతినిధులతో కలిసి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొని యాడుతూ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా హంగర్ రిలీఫ్ కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ సభ్యులు పిట్టల వెంకటేశం, ఆడెపు సదానందం, దాసరి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా విధానంపై అవగాహన సదస్సులు జరగాలి




### గోదావరిఖని ఏసిపి మడత రమేష్

**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 21 (జనంసాక్షి) :** విద్యా విధానంపై అవగాహన సదస్సులు జరుగాలని, జాతీయ విద్యా విధానంపై విద్యార్థులకు క్షుణ్ణంగా తెలిసే వరకు అవగాహన సదస్సులు దోహదపడ తాయని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. గురువారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగిన మ్యాథమెటిక్స్ వర్క్‌షాప్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే జాతీయ విద్యా విధానం వాటి లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని లేనట్లయితే పిల్లలు చదువులో వెనుకబడతారన్నారు. నాలుగు రోజులపాటు మ్యాథమెటిక్స్ వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి పిల్లలు చెప్పిన లెక్కలు సూత్రాలు సులభంగా నేర్చుకోవడం జరిగిందని ప్రోగ్రాం నిర్వాహకుడు సత్యనారాయణ శర్మ అన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని ఆటలతో లెక్కలు చేయడం ఈ వర్క్‌షాప్ గొప్ప విశేషంగా ఆకట్టుకుందని పలువురు పోషకులు, మ్యాథమెటిక్స్ టీచర్స్ అన్నారు. డాన్స్ రూపకంలో లెక్కలు చేయడానికి అందరినీ ఆకట్టుకుంది. నాలుగు రోజులపాటు 300 మంది విద్యార్థులు లెక్కల్లో ఉన్న సూత్రాలను ఉపయోగించి సులభంగా లెక్కలు నేర్చుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రాగినేని రవీందర్ రావు తెలిపారు. ఎన్‌సిఆర్‌టి సభ్యుడైన సత్యనారాయణ శర్మను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు అబ్బుకేశవరెడ్డి, పిఎస్ అమరేందర్, రాష్ట్ర ట్రస్మా అడ్వైజర్ విజయ ఆనంద్, కార్తీక్, పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు యాదవ్, ఉపాధ్యాయులు మాధవి, అమల, పిఎస్ సురజా, సునీత, రమేష్, సాయి వర్షిని తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

### కథలాపూర్ మండల ఎస్ఐ నవీన్ కుమార్



**కథలాపూర్, ఆగస్టు 21 (జనం సాక్షి)** కథలా పూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల వినాయక మండపాల ఏర్పాటు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం మరియు డిజె యజమానులతో పోలీసులు సమావేశమయ్యారు. డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీసు లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వాహకులపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని. అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని చెప్పారు. అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు, వృద్ధులు ఆరోగ్యానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని కథలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డిజే లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కథలాపూర్ మండల ఎమ్మార్వో మరియు ఎంపీడీవో వివిధ గ్రామాల వినాయక మండపాల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి యాజమాన్యం లాభాల వాటా ప్రకటించాలి

## బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 21 (జనంసాక్షి) :** సింగరేణి యాజమాన్యం కార్మికులకు వెంటనే 40శాతం వాటా చెల్లించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 సీహెచ్‌పీలో ద్వారా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ ద్వార, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు, ప్రభావిత గ్రామ పిల్లలకు, సి.బి.ఎస్.ఇ. స్కూల్ ద్వార ఉచిత విద్యా, అందిరికి అందించాలని కోరారు. గోదావరిఖనిలో కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం ద్వారా ఉచిత వైద్యం, కొత్త గనులు ఏర్పటు చేయడం ద్వార కొత్త ఉద్యోగాలను వస్తాయన్నారు. సింగరేణికి రావాల్సిన బాకాయిలు సుమారు 42కోట్ల రూపాయలను సింగరేణి సంస్థకు చెల్లించాలని, 2024-25 అర్థిక సంవత్సరంలో వచ్చిన లాభం నుండి 40శాతం బోనస్ చెల్లించాలన్నారు. కోల్ ఇండియా మాదిరిగా భత్యంలాపై అధాయ పన్ను సింగరేణిలో అమలు పరచాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పొన్నమనేని వేణుగోపాలరావు, నాయకులు అరుకాల ప్రసాద్, రౌతు రమేష్, రాజమహేందర్ రెడ్డి, జబ్బర్‌లాల్ పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా సీఎంపిఎఫ్‌ను చెల్లించడానికి కృషి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 21 (జనంసాక్షి) :** సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్‌ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు సిఎంపిఎఫ్ రామగుండం రీజినల్ కమిషనర్-2 కె. గోవర్ధన్ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్య నిధి మరియు పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా "జీరో పెండెన్సీ" సాధించడం ముఖ్య లక్ష్యంగా ఫేస్-2 సమావేశము నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ నంబర్ అలాట్ మెంట్, పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్‌ను త్వరగా పూర్తి చేయాలని డిజిఎం (పర్సనెల్) సీఎంపీఎఫ్ అధికారులను కోరారు. సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-2 తెలిపారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సీఎంపిఎఫ్‌కు సంబంధించిన పెండింగ్ పెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. ఆర్జీ-2 ఏరియాకు సంభంధించిన 10 పెండింగ్‌లో ఉన్న సిఎంపిఎఫ్ కేసులను ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, సాయికృష్ణ, సంక్షేమాధికారులు అజీజ్, నరేష్, సిఎంపిఎఫ్ అధికారులు రమేష్ కుమార్, జి.అనిత, బి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 21 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 నం దు విధులు నిర్వహిస్తూ గుండె పోటుతో మృతి చెందిన ఈపి గ్రీసర్ / హెల్పర్ సామల రాం మూర్తి కుటుంబానికి సుమారు 15,36,639 రూపాయల చెక్కును అందజేశారు. గురు వారం ప్రాజెక్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ భారత్ కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి సామల రాం మూర్తి భార్య సామల లావణ్యకి 15లక్షల 36వేల 639 రూపాయల చెక్కును అంద జేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...దుఃఖ సమ యంలో దేవుడు బాధిత కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని కోరారు. అదే విధంగా ఈ డబ్బులను పిల్లల చదువులకు వినియోగించాలని, మిగతావి జాగ్రత్త చేసుకోవాలని, ముఖ్యంగా ఎవరికి కూడా అప్పు ఇవ్వవొద్దని, వడ్డీ తక్కువైనా బ్యాంకులో ఎఫ్‌డి రూపంలో భద్రపర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ బీ. శ్యాంసన్, సీనియర్ పర్సనల్ మేనేజర్ సాయికృష్ణ, సంక్షేమాధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 సంవత్సరానికి సంబందించిన హెల్త్ కార్డుల్ని పంపిణీ




**మెట్ పల్లి, ఆగస్టు 21,(జనం సాక్షి)**అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా న్యాయవాదులకు జారిచేయబడ్డ హెల్త్ కారుడ్లతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు .గురువారం ఆయన మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులకు 2025-26 సంవత్సరానికి సంబందించిన హెల్త్ కార్డుల్ని పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఇట్టి హెల్త్ కార్డులతో రెండు లక్షల వరకు మెడి క్లెయిమ్ చేసుకోవచ్చని, 10 లక్షల వరకు యాక్సిడెంట్ కవరేజి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు గంద్ర ప్రవీణ్ రావు, ఏలేటి రామ్ రెడ్డి, బోద లక్ష్మణ్, పుప్పాల రామ్ భూపాల్, దయ్యా రాజారాం, కట్టా నర్సాగౌడ్, యండి రజాక్, పసునూరి సుదర్శన్, రాంపల్లి జగన్, మ్యాన నరహరి, యండి నయీమ్, గుమ్మడి రాజేశ్వర్, బత్తుల నవీన్, కోలా అశోక్ గౌడ్, మోరపు చిరంజీవి, చింతకుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో వైద్య శిబిరం




జమ్మికుంట, ఆగస్టు 21 (జనం సాక్షి): జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని జమ్మికుంట పట్టణం లో గల ప్రభుత్వ డిగ్రీ %&% పీజీ కళాశాల గర్ల్స్ హాస్టల్ లో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 35మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అదేవిధంగా వర్తక సంఘం ఏరియాలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 58 మంది కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితుల రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అదేవిధంగా వెంకటేశ్వర పల్లి గ్రామంలో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 30 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేశారు.ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణకు ల్యాబ్ కు పంపించారు.ఈ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇచ్చారు. ఈ సందర్బంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగా హన కల్పించారు. దోమల నివారణ అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమములో డాక్టర్ చందన,డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ బిందు, వాల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్నకు మారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంఎస్ మంజుల ,రజిత, రాదాఆశాకార్యకర్తలుగ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్న కరీంనగర్ వాసి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలో సప్తగిరి కాలనీ కి చెందిన మంచికట్ల జనార్ధన్ - భాగ్యలక్ష్మి మారుడు మంచికట్ల శ్రీకాంత్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా ను అందుకున్నారు. హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరి యంలో మంగళవారం రోజు నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ యం.కుమార్, ఇస్రో చైర్మన్ నారాయణన్ సమక్షంలో గౌరవ డాక్టరేట్ పట్టా ను పొందారు. శ్రీకాంత్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా. సయ్యద్ షబ్బీర్ అహ్మద్ పర్యవేక్షణలో కంప్యుటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలోని క్లౌడ్ సెక్యూరిటీ అంశం పై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్బంగా డాక్టరేట్ అందుకున్న శ్రీకాంత్ ను తల్లి భాగ్యలక్ష్మి, భార్య ఉషారాణి, కుటుంబ సభ్యులు సునీత, ధృవికలు,బంధుమిత్రులు అభినందించారు.

# లేనివారికి సహాయపడటమే మానవత్వం

## ఆలయ ఫౌండేషన్ ముఖ్య సభ్యులు కీర్తి నాగార్జున

## కృత్రిమ కాలు పెట్టించిన ఆలయ ఫౌండేషన్



**ముత్తారం ఆగస్టు 21(జనంసాక్షి)** సమృద్ధి కలిగిన వారు లేనివారికి సహాయ ఎపడ టమే మానవత్వమని ఆలయ ఫౌండేషన్ ముఖ్య సభ్యులు కీర్తి నాగార్జున అన్నారు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పార్శ లక్ష్మి కి కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు ఎడమ కాలు కోల్పోయింది. కృత్రిమ కాలు పెట్టుకునే స్థోమత లేకపోవడంతో ఆలయ ఫౌండేషన్ ముఖ్య సభ్యులు కీర్తి నాగార్జున్ ను లక్ష్మి కుటుంబ సభ్యులు సంప్రదించారు.ఈ విషయాన్ని నాగార్జున ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి ఈ విషయాన్ని తెలుపగా స్పందించిన ఆయన హైదరాబాద్ లోని భగవాన్ మహావీర్ వికలాంగ్ సమస్థాన వారి సహకారంతో బుధవారం కృత్రిమ కాలును ఉచితంగా పెట్టించారు. మానవతా దృక్పథంతో ఈ సహాయం చేసిన ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఐఏఎస్ అధికారి పి. నరహరి కి పార్శ లక్ష్మి, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ముఖ్య సభ్యులు కీర్తి నాగార్జున మాట్లాడుతూ దివ్యాంగుల సంరక్షణ కోసం ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గొప్ప మానవతావాది నరహరి ఆదేశాల మేరకు ఎన్నో క్యాంపులను ఏర్పాటు చేసి వారికి కృత్రిమ అవయవాలను అందజే శామన్నారు. నిస్సహాయకులు, పేదవారికి ఎన్నో సేవా కార్యక్రమాలను ఆలయ ఫౌండేషన్ ద్వారా అందిస్తుందన్నారు.

## వార్డులలో పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలి




**బోధన్, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని వార్డులలో డ్రైనేజీలను, మురికి కాలువలను శుభ్రం చేసి, ఈగలు, దోమలతో వచ్చేటటువంటి వ్యాధులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి, మున్సిపల్ కమిషనర్ ను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి బి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులను కేటాయించకపోవడంతో స్థానిక సంస్థలలో మురికి కాలువలను డ్రైనేజీలను కూడా శుభ్రం చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాలలో గల వార్డులలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్నదని మురికి కాలువలను శుభ్రము చేయకపోవడంతో దుర్వాసన వస్తుందని దీనివల్ల ఈగలు దోమలు విపరీతంగా పెరిగాయని దోమల వల్ల జ్వరాలు సోకి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డెంగ్యూ మలేరియా తదితర జ్వరాలతో బాధపడుతున్నారని మరికొన్ని చోట్ల విష జ్వరాలతో ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యల పట్ల ప్రభుత్వము అధికారులు నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నారని మండిపడ్డారు స్థానిక సంస్థలకు వెంటనే నిధులను మంజూరు చేసి ప్రజలను అనారోగ్యాల నుండి కాపాడాలని పారిశుద్ధ్యం వంటి అత్యవసర పనులను వేగిరవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్,రవి, దత్తు, కే. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 23న బోధన్‌లో జరిగే మందకృష్ణ మాదిగమహాసభను విజయవంతం చేయండి



**బోధన్, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :** ఈనెల 23వ తేదీన బోధన్ పట్టణంలోని ఆయేషా గార్డెన్ లో ఉదయం 11 గంటలకు వికలాంగులు, చేయూత పింఛన్ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ రానున్నారని కావున ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరుకావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ పిలుపునిచ్చారు. బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుజాత సూర్య వంశీ మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత పింఛన్లు పెంచుతామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న పింఛన్ లను పెంచకుండా చేయుత పింఛన్దారులందర్నీ మోసం చేస్తున్నారన్నారు. మహాజన నేత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటాల ద్వారానే పింఛన్ల పెంపును సాధించుకుంటామన్నారు. కావున వికలాంగులు , బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీతా కార్మికులు ,చేయుత పింఛన్దారులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బోధన నియోజకవర్గం ఇన్చార్జి లసింగారి భూమయ్య మాదిగ, కొడాలి స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి, కనక ప్రమోద్ మాదిగ, జిల్లా అధ్యక్షులు సలీం, విహెచ్ పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, తాడెం అబ్బయ్య మాదిగ, పట్టణ అధ్యక్షుడు, కృష్ణవేణి, మహిళా అధ్యక్షురాలు యమునా మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు, రొడ్డ ప్రవీణ్ మాదగ, జిల్లా ఉపాధ్యక్షులు, బండారి పోశెట్టి మాదిగ, జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మట్టు పద్మ మాదిగ, జిల్లా కన్వీనర్, గంధమల చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఆకారం రమేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ స్వప్న మాదిగ, కిన్నెర మోహన్, యాదవ్ రావు, గైనీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం నిరంతర పోరాటం

### సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. నాగయ్య



**మంథని, (జనంసాక్షి) :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేశారు. రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పరిశీలించి అక్కడనుండి కాకర్లపల్లి దళితులతో గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి గ్రామంలో సభ నిర్వహించారు. ప్రజలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సిపిఎం బృందానికి అందజేశారు. అనంతరం మంథని కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయాన్ని నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల నాగయ్య మాట్లాడుతూ.. రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను భూమిలేని కాకర్లపల్లి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సూరయ్య పల్లి గ్రామంలో 40 మంది ముదిరాజు కుటుంబాలు ఉంటున్నాయని వీరి ప్రధాన వృత్తి చేపల పట్టడం.. కానీ వీరికి సొసైటీ చెరువు లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రధాన వృత్తి లేకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నిం చారు. గత్యంతరం లేక వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వీరు చేపలు పట్టుకోవడానికి చెరువును చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ముదిరాజులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరా టాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ సిపిఎం నాయకులు ఆర్ల సందీప్ గొర్రెంకల సురేష్ మంథని లింగయ్య బాబు రవి నక్క శేఖర్ వివేక్ రాజయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన జిఈసిఓ



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 21 జనం సాక్షి...**మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను జిఈసిఓ సుకన్య గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కస్తూర్బా పాఠశాలలోని వంటగది స్టోర్రూమ్, పాఠశాలలోని ఫెసిలిటీని పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ...పాఠశాలలోని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని,అశుభ్రంగా ఉండడంవల్ల ఈగలు దోమలు చేరి విద్యార్థులకు అనారోగ్యానికి గురిచేస్తాయని తెలిపారు.అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, విద్యను అందించాలని తెలిపారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. పాఠశాలలోని సమస్యల గురించి,విద్య బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి

### ఐసిడిఎస్ సిడిపిఓ పుష్పలత



**మంథని, (జనంసాక్షి) :** గర్భిణీలు బాల్ంతలు శిశువులు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిడబ్ల్యూఓ వేణుగోపాల్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు ప్రత్యేక ఆధార్ సెంటర్ క్యాంపును గురువారం ప్రారంభించారు. మూడు రోజులపాటు ఈ క్యాంపును శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పుష్పలత తెలిపారు. ఇందులో ఫేస్ రీ గ్నైజేషన్ ఆధార్ కార్డు అప్డేట్ లేనివారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు మహిళలు బాలింతలు, చిన్నారి లను ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్యాల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ సిటిజన్స్ డే

**ఎడపల్లి, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం జాతీయ సీనియర్ సిటిజన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, ఇలాంటి సత్కార్యములు చేస్తున్న సంఘం కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల తహశీల్దార్ దత్తాద్రి, సీనియర్ సిటిజన్ సంఘం రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్, బోధన్ శాఖకు చెందిన శ్రీ నివాస్ రావు, విఠల్ రావు ,ముత్తెన్న, ఎడపల్లి మండల అధ్యక్షులు పోల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెరుక రాజలింగం, గంగామణి, ప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ సీనియర్ సిటిజన్స్ రోజును పురస్కరించుకొని కె.హన్మంతరావు, శ్యామ్ లాల్, లక్ష్మి నారాయణ, కె.గంగారాం, యస్.రాధా మెర్సీ లను ఘనంగా సన్మానించారు.



## భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

### గుండ్ల చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్



**ఆర్మూర్, ఆగస్టు 21 ( జనంసాక్షి):**వినాయక చవితి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని వినాయకుడి నిమజ్జనం జరిగే గుండ్ల చెరువు ప్రాంతాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా చేసిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో లేవని అసంతృప్తి చెందారు. పట్టణ ప్రజలందరూ తరలివచ్చే ప్రాంతానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. గుండ్ల చెరువును వినాయక సాగర్ గా మార్చుతామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు అశ్లీల నృత్యాలు,అశ్లీల పాటలు పెట్టకుండా భక్తి భావం పెంపుందేలా ఉండాలన్నారు. డీజే లకు ప్రాధాన్యత ఇవ్వకుండా భజనలు, భక్తి పాటలతో వినాయక నిమజ్జనం ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ రాజు,సీఐ సత్యనారాయణ గౌడ్, నీటిపారుదల శాఖ డిఈ శ్రీకాంత్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)**ఈనెల 22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్ర ˘మాన్ని ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానిం చాలని, ఆయా గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు, ఏపీవోలు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలా చూడాల న్నారు.. గ్రామ సభలో ఆయా గ్రామంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సిగ్రిగేషన్ షెడ్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు, తదితర పనుల వివరాలను ఆ పనులను చేపట్టడం వలన గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలని,అలాగే ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పనిచేసిన ఉపాధి హామీ కూలిని, అత్యధిక పని దినాలు పనిచేసిన దివ్యాంగ కూలిని, మల్టీపర్పస్ వర్కర్స్ సన్మానించాలని డిఆర్డిఓ సురేందర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డీపీఓ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనం సాక్షి)** :కామారెడ్డి జిల్లా ఎస్ పీ రాజేష్ చంద్ర అదేశాను సారం పోలిస్ కళాబృందం బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదర్శన ఇవ్వడం జరిగింది. పాఠశాల విద్యార్థుల కు చక్కని అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరాల గురించి, మూఢ నమ్మకాల గురించి, బాల్యదశల ప్రేమ గురించి ఏ విధంగా నష్టపోతున్నారో "పోలిస్ కళాబృందం " వారి మాటలు, పాటల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విదంగా శివరించడం జరిగింది . కార్యక్రమంలో బీర్కూర్ ఎస్ ఐ రాజశేఖర్, ఏఎస్ఐ అప్రు, పోలిస్ కళాబృందం, హెడ్ కానిస్టేబుల్, బ్లూకోట్ సిబ్బంది, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వదలపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 21 జనం సాక్షి**...మండలంలోని వదలపర్తి గ్రామంలో 6 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు కొనసాగడంతో అట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ పనులు శరవేగంగా పూర్తి చేయాలని తెలిపారు.గ్రామానికి ఆరు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 5 బీస్మెట్ లెవెల్లో పూర్తయ్యాయని ఒకటి పనులు మొదలు పెట్టారన్నారు.అలాగే ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా ఐటిఐ కాలేజీ ఏర్పాటు కాగా ప్రతి గ్రామం నుండి ఐటిఐ విద్యాభ్యాసానికి మోటివేషన్ చేయాలని కార్యదర్శులకు సూచించగా గ్రామ కార్యదర్శి అజీమోద్దీన్ గ్రామంలోని యువకులకు ఐటిఐ విద్యా వ్యాసం పట్ల అవగాహన కల్పించారు.గురువారం ఎంపీడీవో ప్రభాకర్ చారి సైతం విద్యార్థులకు ఐటిఐ విద్యాభ్యాసం పట్ల మోటివేషన్ చేయడంతో ఒక యువకుడు ఐటిఐలో చేరుతానని తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అజీమోద్దీన్,ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి: సిపిఎం డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి).**కామారెడ్డి జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఖరీఫ్ సీజన్ ప్రారంభాని కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం పై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయయ్యాని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు అట్లాగే బిజెపికి చెందిన భారతీయ కిసాన్ సంగ్ నాయకత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం బిజెపి అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. జిల్లా అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడం లో చొరవ చూపించాలని సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపారా పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రభుత్వం యూరియాను జిల్లాకు కేటాయించిందా ప్రభుత్వం యూరియాను జిల్లాకు సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యూరి యాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారు పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక యూరియా వస్తే రైతులకు ఏమి ఉపయోగం ఉంటుందని అన్నారు. యూరియాను పిఎసిఎస్ ల ద్వారా కాకుండా ప్రయివేట్ దుకాణాల ద్వారా అమ్మకాలు జరుపు తున్నారని,గోదాములలో యూరియా ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోపిడీ చేసే విధానాలకు పాల్పడుతున్నారని,మన రాష్టానికి సంబందించిన ఎరువులు బిజెపి పాలిత రాష్టాలకు అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయనీ ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి లోపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని,సమయానికి యూరియాను అందించకపోవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు సాగుకు అనుగుణంగా యూరియాను పంపిణి చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్, కొత్త నర్సింలు, ముధం అరుణ్, సత్యం, శ్రీహరి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఇలియాజ్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు మహమ్మద్ ఇలియాజ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9:00 లను ప్రారంభం కావడం జరుగుతుందని,రక్తదానం చేసిన రక్తదాతలకు హెల్మెట్ ను బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు గురువారం తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయమని అడగడంతో వెంటనే స్పందించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మహమ్మద్ ఇలియాజ్ కి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం ,రెడ్ క్రాస్ ల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది..

## పెద్దమ్మ దేవాలయానికి వంట పాత్రల బహూకరణ



**వీణవంక ఆగస్టు 21(జనం సాక్షి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం గత 26 వారాలుగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. దీనికి కావలసిన వంట పాత్రలను కీర్తిశేషులు నూనె వీరయ్య- ఓదమ్మ దంపతుల జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు నూనె సతీష్ -పద్మ ,మనుమరాలు,మనుమడు సౌమ్య ,రాజు,శంకర పట్నం మండలంలోని కన్నాపూర్,వారి నివాసం హైదరాబాద్ వాస్తవ్యులు పెద్దమ్మతల్లి దేవాలయానికి 6000/-ఆరువేల రూపాయల విలువగల వంట పాత్రలు బహుకరణ చేసినారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము చేస్తున్న కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు మాకు వెంట ఉంటూ ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలం దరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరినీ పెద్దమ్మతల్లి ఎల్లవేళలా కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,సభ్యులు రాయణవేణి అంజి, రాయణవేణి సాగర్,అరసం సాయి,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ స్వరూప- చంద్రయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు రాయణవేణి మదునయ్య, డైరెక్టర్ రాయణవేణికనుకయ్యులు తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ రమేష్ ను ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 21,(జనం సాక్షి)** ఇబ్రహీం పట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కు ఉత్తమ అవార్డు ఎంపికై, ఆగష్టు 15 న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని అందుకోగ, గురువారం నాడు ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు తహసిల్దార్ వరప్రసాద్, మాజీ జెడ్పిటిసి కొక్కు పురుషోత్తం, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మత్తు పదార్థాలను రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)**జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్, ఎక్సైజ్, విద్యా శాఖ, ఐసిడిఎస్ అధికారులతో జిల్లాలో మదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవులను మానసికంగా పశువుల స్థాయి కి తీసుకువెళ్తాయని, మత్తు పదార్థాలకు బానిస వ్యక్తులు సమాజంలో అరాచకాలను సృష్టిస్తారని అన్నారు. జిల్లాలో ఏ స్థాయిలో కూడా మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా అన్ని పాఠశాలలు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలను వివరించాలని అన్నారు. అలాగే పోలీస్ ఎక్సైజ్ తదితర శాఖలో అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా కాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకో వాలని సూచించారు. జిల్లాలో మద్యానికి బానిసైన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ చేసి సాధారణ స్థితికి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల స్థాయి నుండి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులు ఎవరైనా విచిత్రం గా ప్రవర్తించిన, క్లాసులకు హాజరు కాలేకపోయినా, అనారోగ్యం పాలైన ఆయా విద్యార్థులకు గుర్తించి వాటికి గల కారణాలను పూర్తిగా పరిశీలించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా అన్ని స్థాయిల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ మరియుఐ సిడిఎస్ డిపార్ట్మెంట్ వారు మరింత ఎక్కువగా మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, డిడబ్ల్యుఓ ప్రమీల, డీఈవో రాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన

## జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)**నేరానికి సంబంధించి సంఘటన స్థలంలోని సాక్ష్యాధారాలను సేకరించి నిందితులను గుర్తించడంలో ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం కామారెడ్డి జిల్లాకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని జిల్లా ఎస్పి యం. రాజేశ్ చంద్ర జిల్లా పోలీసు కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని కామారెడ్డి జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి పలు రకాల సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ కే నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్సీఐలు,మరియు ఎస్ఐలు, క్లూస్ టీమ్, తదితరులు పాల్గొన్నారు..

# రుద్రావరం సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ తీర్థం



**వేములవాడ, ఆగస్టు 21(జనం సాక్షి):**వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు. ఆయనకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేగులపాటి కృష్ణదేవరావు మాట్లాడుఅతూ గతంలో వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలిచినవారు కనీసం చూద్దామంటే కనిపించలేదని కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడు తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీఏబాధ్యత ఇచ్చిన నెరవేరుస్తూ ముందుకు పోతానని పేర్కొన్నారు.

## ఈనెల 23 న బీర్కూరుకి మందకృష్ణ మాదిగ రాక



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనం సాక్షి) :**వికలాంగులు చేయూత పెన్షన్ దారుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నమోసానికి ఇక ప్రతీకారం తప్పదని ముఖ్యమంత్రి తో తాడోపేడో తేల్చుకోనే సందర్భం ఆసన్నమైందని గుర్తు చేస్తున్నామన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు, ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 20నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని ఇక తాడోపేడో తేల్చుకుంటామని తెలియ చేస్తున్నామన్నారు. బీర్కూర్ మండలం బరంగ్ ఎడ్గి, కిష్టపూర్, దామరంచ గ్రామాల్లో గురువారం ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల సమావేశం జరిగింది ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యెల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు గాంధారి గంగారాం, వికలాంగుల నాయకులు కుమ్మరి సాయిలు, రాములు, కుమ్మరి బాలయ్య, గంగారాం, శివకుమార్ మరియు వికలాంగులు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్య

## కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)**వర్షాల ప్రభావంతో నీరు నిల్వ ఉండి అధికంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పాశుధ్య కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురిసిన అనంతరం వాన నీరు నిలిచి ఉండి ఆ నీటిలో దోమలు గుడ్డు పెట్టి దోమలు అధికంగా వృద్ధి చెందాయని అధికారులు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మరింత పకడ్బందీగా నిర్వహించి ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, డ్రై డే రెగ్యులర్ గా నిర్వహించాలని అన్నారు. మరొకసారి జిల్లాలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీలో ఎక్కడ కూడా డ్రైనేజీలు బ్లాక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమం ద్వారా కామారెడ్డి మున్సిపాలిటీకి నిర్దేశించిన రెండు లక్షల మొక్కలను ఈ నెల చివరిలోగా నాటి జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్లో వివరాలను పొందుపరచాలని, కలెక్టరేట్ ఆవరణలో మియావకి పద్ధతిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, వర్షాలలో దెబ్బతిన్న పట్టణంలోని రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు.

# కామారెడ్డి జిల్లా సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి).**శ్రీ రామకృష్ణ వైదిక పీఠం వేద పాఠశాల టేక్రియాల్ లో గురువారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి మడ పతి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఆయన మాట్లాడుతూ మేము తీర్మానం చేసిన పత్రాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కృష్ణమాచారి రమేష్ మహారాజ్ మహేష్ గార్లకు అడందజేయడం జరిగింది కామారెడ్డి జిల్లా దూప దీప సంఘం కార్యవర్గాన్ని రద్దు చేయాలని నిర్ణయంచడమైనది. సమావేశంలో పాల్గొన్న పలు మండలాలు కామారెడ్డి. మాచారెడ్డి. నాగిరెడ్డిపేట్. ఎల్లారెడ్డి రామారెడ్డి. రాజాంపేట్. బిక్ నూర్. పాల్వంచ. మనండలాల నుండి అధ్యక్షులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



**ముత్తారం ఆగస్టు 21(జనంసాక్షి )**అన్ని మతాలకు చెందిన పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముత్తారం ఎస్సై గోపతి నరేష్ అన్నారు. గురువారం రోజున పోలీస్ కార్యా లయంలో అన్ని మతాల పెద్దలు, వివిధ సంఘాల సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా వినాయకచవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు అన్ని వివరాలతో పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు మండపాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఒకేరోజు వచ్చాయని,ఆ రోజు ఎవరైనా పోలీసు విధులకు ఆటంకం కల్గిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో మతాలతో పాటు, ఇతరులను కిం చపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా కూడా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు

# యాంత్రీకరణకు మహిళా రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ

## మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్

**ఎడపల్లి, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోన సన్న- చిన్నకారు,మహిళా రైతులు మరియు ఎస్సీ ఎస్టీ మహిళా రైతులు యాంద్రీకరణలో భాగంగా వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎడపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 31 వరకు ఉందని, తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ శాఖ నేటి నుండి నూతన వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను రైతుల కోసం వివిధ యాంత్రికరణ పనిముట్లుపై 40-50 శాతం రాయితీ తో ఈ పథకం అందజేస్తుందన్నారు. ఇందులో భాగంగా 14 రకాల యంత్ర పరికరాలు రాయితీపై అందచేయనున్నారు. ఇందులో చేతి పంపులు, పవర్ స్ప్రేయర్స్, రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్స్, ట్రాక్టర్ తో దమ్ము చేసే పరికరాలైన భోజ చేసే పరికరాలు,గడ్డి చుట్టే పరికరాలు విత్తనం అలికి మెషిన్ మన నియోజకవర్గానికి కేటాయించడం జరిగింది కావున రైతులు తమ యొక్క పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో మరియు ట్రాక్టర్ తో నడిచే పరికరాలు కొరకు కావాల్సిన రైతులు వారి ఎ పేరు మీద ఆర్ సి ఉండాలన్నారు. పూరించిన దరఖాస్తు ఫారాలను రైతు వేదిక వద్ద అధికారులకు అందించాలని ఈ అవకాశాన్ని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ కోరారు.

# ఆత్మకూరులో ఇసుక రీచ్‌ను రద్దు చేయాలి

## కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**ప్రజా విచారణ, పర్యావరణ అనుమతి లేకుండా ఇసుక రవాణా ఎమ్మెల్యే డా సంజయ్**



**మెట్ పల్లి, ఆగస్టు 21, (జనంసాక్షి):** మెట్ పల్లి మండలంలో ని ఆత్మకూర్ గ్రామంలో ఇసుక రీచ్ ని రద్దు చేయాలనీ జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత కి కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు ఏంపిపి మారు సాయిరెడ్డి, ఆత్మకూర్ గ్రామభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఫిర్యాదు లేఖను అందజేశామని తెలిపారు.ప్రజా విచారణ పర్యావరణ అనుమతి లేకుండా జరుగుతున్న ఇసుక రవాణా తక్షణమే రద్దు చేయాలనీ మండలంలోని ఆత్మకూర్ గ్రామ జరుగుతున్న ఇసుక రవాణా సమస్యను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని,గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని గ్రామస్థులు ఏకగ్రీవంగా ఇసుక రవాణాకు వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు.ఈ పరిస్థితి రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోందని ప్రజల జీవన విధానం, భద్రత, పర్యావరణం అన్నీ ముప్పుకు గురవుతున్నాయని పేర్కొన్నారు.ఇప్పటి వరకు ఎలాంటి ప్రజా విచారణ జరగలేదని పర్యావరణ అనుమతి పొందలేదని తెలియజేశారు.పర్యావరణ నష్టం మాత్రమే కాకుండా, శాంతి భద్రతా సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం లేకపోలేదన్నారు.జిల్లా యంత్రాంగం వెంటనె జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.చట్టపరమైన ప్రక్రియలు పూర్తి అయ్యే వరకు, ముఖ్యంగా పారదర్శక ప్రజా విచారణ జరిగి, పర్యావరణ అనుమతులు లభించే వరకు, అన్ని ఇసుక రవాణా కార్యక్రమాలను తక్షణమే నిలిపివేయాలని కోరారు.ఇట్టి విషయం గూర్చి అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంతోషిమాత దేవాలయంలో

# శ్రావణ మాసం ప్రత్యేక పూజలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలోని సంతోష్ నగర్ లోని సంతోషి మాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సంతోషిమాత దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు మాట్లాడుతూ...శుక్రవారం రోజు తెల్లవారుజామున ఉ.6.00 గంటలకు అభిషేకాలు, కుంకుమ పూజ, అర్చనలు, ఉ.8.00 గంటలకు హెూమం చేయబడును. అమ్మ వారికి ఒడిబియ్యంతో పెట్టిన చీరలు వేలం వేయబడును. మధ్యహాన్నాం 1.00 గంటకు అన్నదాన కార్యక్రమం కలదు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు భాద్యులు కాగలరు. అమ్మవారిని గత 35 సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ కరెంటు అందించడమే మా బాధ్యత

## ట్రాన్స్కొ టెక్నికల్ డి ఈ ఉపేందర్



**సైదాపూర్ ఆగస్టు 21 (జనంసాక్షి)** సైదాపూర్ మండలంలోని పెరిక పల్లి గ్రామంలో విద్యుత్ అవసరాలపై పొలంబాట కార్యక్రమంలో ముఖ్య అతిథి హుజురాబాద్ టెక్నికల్ డి ఇ ఉపేందర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా లో వోల్టేజ్ మరియు లూస్ వైర్లు రైతుల ఇబ్బందులకు గురవు తున్నారని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ నూతన లైను ఎంతో ఉపయోగపడు తుందని తెలియజేశారు. ఎక్కడైతే 11 కెవి క్రాస్ లైన్స్ లోలెవ్త్ పోల్స్ ఉన్నాయో వాటిని తొలగించి నూతన పోల్స్ వేసి ఎత్తు పెంచాలని విద్యుత్ అధికారులకు ఎవరైనా కన్జ్యూమర్ ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయాలని విద్యుత్ సిబ్బందికి సూచించారు. దీని వలన ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు . ఓ&ఎం స్టాఫ్ కు భద్రత సూచనలు పాటిం చాలని తప్పకుండా ఎర్త్ రాడ్స్ వాడాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ లైన్మెన్ రాజన్న, అసిస్టెంట్ లైన్మెన్ కార్తీక్, సమ్మయ్య, కుత్బుద్దిన్, గ్రామస్తులు రాకేష్ శ్రీనివాస్, కొమురయ్య, జనార్ధన్, రమేష్,పోచయ్య, కనకయ్య, సుధాకర్, తిరుపతి కనకయ్య, కరుణాకర్, లచ్చయ్య, కొమురయ్య, మహేష్, బిక్షపతి, తిరుమల, శ్రీనివాస్, వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

## పి ఏ సి ఎస్ డైరెక్టర్ మద్దెల వెంకటలక్ష్మి,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య

**ముత్తారం ఆగస్టు 21(జనంసాక్షి)** ముత్తారంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని పి ఏ సి ఎస్ డైరెక్టర్ మద్దెల వెంకటలక్ష్మి, కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం,ఆదార్ జీరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకు రావాలని కోరారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువ తో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందు బాటులో ఉంచుతున్నామని,రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని,రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకరోవాలని కోరారు.

# భారీ వినాయక ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ పెద్ద స్తంభాల ఏర్పాటు : డి ఈ విజయ సారది



**గాంధారి ఆగస్టు 21 (జనంసాక్షి)** గాంధారి, లింగంపేట్ టౌన్ లో వినాయక చవితి పండగ పురాష్కరించుకొని విద్యుత్ శాఖవారు ముందస్తు ఏర్పాట్లు చెప్పట్టారు ఎల్లారెడ్డి డి ఈ వై. విజయసారధి, ఏ డి ఈ చికోటి మల్లేశం, పర్యవేక్షణలో లింగంపేట్ టౌన్ లో గల లో హైట్ తక్కువ ఎత్తులో గల స్థంబాలను గుర్తించి వాటి స్థానంలో 9.1 మీటర్ ఎత్తు మరియు 11 మీటర్ ఎత్తు గల పొల్లు వేసి పైకి జరిపారు. గణేష్ మండప నిర్వాహకులు తక్కువ ఎత్తులో స్థంబాలను గుర్తించిన మా సిబ్బందికి తెలియచేయాలనీ తెలిపారు. స్వతగా చేతులతో కర్రలతో విద్యుత్ వైర్లను తకారాదని, గణేష్ మండపల వద్ద ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వైర్లనే వాడాలని, విద్యుత్ వైర్లకిందా మండపలు పెట్టారదని తెలిపారు. అలాగే గణేష్ పండగ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద పోతంగల్ గ్రామంలో లో వాల్టెజ్ సమస్య గుర్తించి అదనపు 25 కెవిఎ నియంత్రిక ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి ఈ వై. విజయ సారధి, ఏ డి ఈ చికోటి మల్లేశం, ఏఈ పి. లక్ష్మయ్య, ఏఈ సాయినాథ్, లైన్ మెన్ వాహిద్, లైన్ ఇన్స్పెక్టర్ చందర్ లైన్ మాన్ తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 21 జనం సాక్షి.** అకాల వర్షం కారణంగా నిజంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల మండలంలోని ఆయా గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలకు ముప్పు వాటిల్లకూడదని శరవేగంగా నిజంసాగర్ బ్యాక్ వాటర్ను దిగువకు పంపి పంట పొలాలను కాపాడినందుకు మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గతంలో కంటే ఇప్పుడు పంట పొలాలు ఎక్కువగా దెబ్బ తినలేదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.పంట పొలాలు ముప్పు నుండి కాపాడినందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు, జిల్లా అధికారులకు,జూకల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావుకు మండల రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, సంజీవులు,పర్వత్ రావు, జీవరత్నం,సుధాకర్,నాగేశ్వర్, సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్, ఇమామ్,సాయ గౌడ్,ఠాగూర్, మధు,సాయిలు,పీర్ రెడ్డి,శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టం అందజేయాలి

## మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



**బిచ్కుంద ఆగస్టు 21 (జనంసాక్షి)** గత కొంతకాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు జుక్కల్ నియోజకవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న పంటలకు వెంటనే పంట నష్టం అంచనా వేసి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టం అందించాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. గురువారం నాడు డోంగ్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట పెట్టుబడి సాయంగా రైతుబంధును అందించేవారని, 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాయ ప్రజలకు మాటలు చెప్పి గద్దెనికి రైతులను విస్మరించిందని మండిపడ్డారు. రైతులకు అందించాల్సిన రైతుబంధును నాలుగు సీజన్లకు గాను ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలను అందించాల్సి ఉండగా 11 వేల రూపాయలని అందించిందని, మిగతా ప్రతి ఎకరాకు19వేల రూపాయలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, రుణపడి ఉన్న రైతుబంధు మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడంతో పాటు వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టపరిహారాన్ని కూడా వెంటనే రైతులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

**అధికారులకు ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**

గత నాలుగు రోజుల క్రితం కురిసిన నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టు లలో ఎగువ భాగం నుండి వరద నీరు వచ్చి చేరడంతో నిజాంసాగర్, కౌలాస్నాల వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో బిచ్కుంద మండలంలోని షట్లూరు గ్రామంలో ముగ్గురు గొర్రెల కాపరులు, ఒక రైతు తో పాటు 656 గొర్రెలను ప్రాణాలతో పాటు రక్షించిన అధికారులకు, రెస్క్యూ టీం సభ్యులకి, దగ్గర ఉండి సహాయసహకారాలు అందించిన యువతకు ధన్యవాదాలు తెలిపారు.

# 24న జనహిత పాదయాత్రను విజయవంతం చేయండి

కూర్చుంటే రాజ్యాంగం పరిరక్షించబడుతుంది. కేటీఆర్ భాష థర్డ్ క్లాస్‌కి మారిపోయి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ బీజేపీ వెంట వెళ్తారా...? తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి గా ఇండియా కూటమి వెంట వస్తారా వారి విజ్ఞత కి వదిలేస్తున్నా.. యూరియా ఎవరు ఇస్తే వారికి ఓటు వేస్తామని కేటీఆర్ చెప్తున్నారు. 10 సంవత్సరాలు మంత్రిగా చేసిన ఆయనకు యూరియా ఎవరు ఇస్తారు తెలియదా..? యూరియా తెలంగాణ ప్రభుత్వం నుండి తయారు కాదు. ఇది ఉమ్మడి గా కూడా లేదు. యూరియా అంత కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. తెలంగాణ కి వివక్ష పూరితంగా ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వాన్ని బదనం చేయాలని చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాక్షసానందం పొందుతున్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. కొంతంది కృతిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... పాదయాత్రలో ప్రజల వద్దకు వెళ్తూ ప్రజాహితం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లోకి చేరుతున్నాయా అనేదానిపై కార్యక్రమాలు తీసుకున్నాం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా ఇస్తూ ఈ పాదయాత్ర ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం రైసింగ్ తెలంగాణ గా తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుని సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థులు , యువకులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 19 నెలల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమం అభివృద్ధి చేసి చూపించింది. 21 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేశాం..సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం. ఈనెల 24 వ తేదీన ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాదయాత్ర లో పాల్గొంటారు.24 వ తేది సాయంత్రం 4 గంటలకు గంగాధర మండలంలో జన హిత పాదయాత్ర ఉంటుంది.ఈ పాదయాత్ర లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జి లు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలంతా పాల్గొంటారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు

అన్న చెందాన మాట్లాడారని తెలిపారు.అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయ చైతన్యానికి ప్రతీక అని అన్నారు. పిసిసి పదవుల కోసం తీసుకున్న అప్లికేషన్లలో రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 1700 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కళ్ళలో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే ప్రతి ఎన్నికల్లో వారికి గెలుపులో మేము భాగస్వామ్యం అయితామని అన్నారు.మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ పదవుల్లో మహిళలకు కూడా పెద్ద పీట వేస్తామని అన్నారు..కొత్త పాత అని తేడా లేకుండా అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. బిజెపి టిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయి బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో చోరీ చేశాయని అన్నారు. దానికి నిదర్శనమే 2018 ఎన్నికల్లో మేము ఓడిపోవడానికి కారణమని ప్రస్తుతం గత ఎన్నికల సుప్రీంకోర్టులో కేసు ఇంకా నడుస్తుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ఎన్నికలను మోడీ అనుమతితో కేసిఆర్ ఒక సంవత్సరం ముందుగానే జరిపి వోట్ చోరీని టెస్టు చేశారని అన్నారు.బిజెపి ప్రభుత్వంలో ప్రతిపక్షాలు ఎక్కడ బలంగా ఉన్నాయో అక్కడ ఓట్ల చోరీ చేస్తూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి లొట్ట పోయినట్లుగా సీట్లతో ఇతరుల సపోర్ట్ తో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని, కేంద్రంలో చంద్రబాబు నితీష్ కుమార్ తోక జాడిస్తే తమ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలని అన్నారు.

కేటీఆర్ కోట్ల చోరీపై మాట్లాడకుండా యూరియా కొరతపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన బిజెపి ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచిందని 36 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన టిఆర్ఎస్ పార్టీ 0 సీట్లకే ఎలా పరిమితమైందని ప్రశ్నించారు.పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి హరీష్ రావు, కవిత ముఖ్యమంత్రి పీఠం కోసం తమలో తమ కొట్టుకుంటున్నారని నేనేమి తక్కువ అన్నట్లు నాలుగో వ్యక్తి సంతోష్ రావు కూడా పోటీ పడుతున్నారని అన్నారు.

తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తొలగించిన నాడే తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పేగు బంధం తెగిపోయిందని రాష్ట్రంలో ఏం చేయలేని కెసిఆర్ బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవాలని చూశారని అన్నారు.రానున్న 10 సంవత్సరాలే కాకుండా మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా తీజ్ ఉత్సవాలు

**కోనరావుపేట(జనంసాక్షి):** కొనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంకు సంబంధించిన హనుమాన్ తండాలో తండా నాయకుడు మాలోతు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా తీజ్ ఉత్సవాలను నిర్వహించారు కార్యక్రమంలో బన్స్ నాయక్ మాలో సుధాకర్ రత్నాకర్ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపొందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- పెద్దకల్వలోని ప్రభుత్వ బీసి వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** బీసి హస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్ద కల్వలోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహర పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో

# నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి)** జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు మరియు అన్ని మతాల పెద్దలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాస్థాయి పీస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయని జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని ఉత్సవ నిర్వాహకులు, అన్ని మతాల ప్రజలు సోదర భావంతో మెలిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించే ముందు ప్రతిష్ఠించే స్థలానికి, మరియు నిమజ్జనానికి ఊరేగింపు తీసుకువెళ్లేందుకు రోడ్డుకు అనుకూలమైన సైజు విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని, రోడ్లను ఆక్రమించి వినాయక మండపం నిర్మించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సరైన స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని, ప్రతి మండపం వద్ద రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి వినాయక మండపానికి ఒకరు బాధ్యులుగా ఉండి ప్రభుత్వం నుండి సరైన అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని, లౌడ్ స్పీకర్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలో మేరకే జరగాలని, నిమజ్జన సమయంలో కూడా చిన్న పిల్లలు, మహిళల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం రోజు ఉదయం త్వరగా ఊరేగింపుగా వినాయకులను తీసుకుని వెళ్లాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే వినాయక మండపాలకు విద్యుత్ సరఫరా చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తెలియకుండా లూజ్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

వర్షాల వలన గుంతలమైన రోడ్లను మరమ్మత్తులు చేసి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి సులభంగా వెళ్లేలా చూడాలని, నిమజ్జనం స్థలాల వద్ద విద్యుత్, త్రాగునీరు, క్రేన్ల సౌకర్యం కల్పించాలని సానిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను, ఇదేవిధంగా గ్రామపంచాయతీ స్థాయిలలో కూడా చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు కామారెడ్డి ఎల్లారెడ్డి ఆర్డీవోలు పోలీస్, రెవెన్యూ, ఫైర్, పంచాయతీ మున్సిపల్ అధికారుల సహకారంతో ఓవర్ ఆల్ గా పర్యవేక్షించాలని, ఇదే సమయంలో మిలాద్ ఉన్ నబి పండుగ కూడా వస్తుందదంతో పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, డివిజన్ మరియు మండల స్థాయి పీస్ కమిటీలను ఏర్పాటుచేసి సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ వినాయక చవితి అతి పెద్ద ఉత్సవం అని వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ముందు పోలీస్ శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిర్ణీత సమయం వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలని, ఫైర్ సేఫ్టీ కొరకు ప్రతి మండపం వద్ద అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అన్నదానం చేసేటప్పుడు ఎలాంటి తొక్కిసలాట జరగకుండా ముందస్తు పోలీసులకు సమాచారం అందించాలని, వర్షా కాలం కాబట్టి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంటది గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్లను అన్ని పునులచే మాత్రమే కనెక్షన్లు ఇప్పించాలని, డిజెలకు బదులుగా స్థానిక డప్పు కళాకారులకు ఉపాధి కల్పిస్తూ వారి సేవలను ఉపయోగించుకోవాలని, వినాయక చవితి ,మిలాద్ -ఉన్-నబి పండుగలను శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ మండప కమిటీ సభ్యులు, హిందూ , ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డుల ద్వారా విన్నపం**

**మంథని, (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం దాటిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే లేకుండా పరిపాలన కొనసాగించిందని వారు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల డిమాండ్లన్నీ నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. కానీ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఎన్ని సార్లు గోడు వెళ్ళబోసుకున్న పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి గురువారం పోస్టు కార్డుల ద్వారా వివరించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు గుర్రం దేవేందర్, దేవర్ల విజయకుమార్, ఎండి సర్వర్, కొసినేని రమేష్, కాజీపేట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**గురువారం ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి):** ఒకప్పుడు పల్లెల్లో జానపదాలు, ఉద్యమాలలో కూడా మాటలను పాటలుగా మలిచి గ్రామాల్లో కాకుండా పట్టణాల్లో సైతం జానపద గీతాలు వినిపించి, అందరి మన్ననలు పొందారు. మలిదశ ఉద్యమంలో కూడా పాల్గొని వారి యొక్క గొంతును ప్రపంచానికి తెలిపారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జానపదాలు పాడే వారికి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని జానపద కళాకారులు సోంటెమ్ సాయిలు యాదవ్ గురువారం పత్రిక ముఖంగా తెలియజేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జానపద కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు.




## ఇందూరులో గణేష్ శోభాయాత్ర రూట్ పరిశీలన

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనం సాక్షి) :** నిజామాబాద్ పట్టణంలో వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మున్సిపల్ అధికారులు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని వినాయక ఉత్సవ ఊరేగింపులో అప్రమత్తంగా ఉండి విద్యుత్ తీగలను ఉత్సవ విగ్రహాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు మరియు కేబుల్ వైర్లను తొలగించి రోడ్డు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి గణేష్ శోభ యాత్రలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.



### చెరువు కుంటల మరమ్మతులపై

## అధికారులు దృష్టి సవరించాలి

**సదాశివనగర్ఆగస్టు 21 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ ముద్దుజి వాడి చెరువులను పరిశీలించాలని మాలి దశ ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని గురువారం ధర్మరావుపేట ముద్దుజి వాడి గ్రామాల చెరువులను రైతులతో కలిసి ధర్మ రావు పేట పెద్ద చెరువు కట్ట కుంగిందని ముందు భాగంలో నెర్రె బాచింది .ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అలాగే ముద్దోజి వాడి చెరువు తూము దెబ్బతిని నీరు వృధాగా పోతుందని రైతులు చెప్పగా దాన్ని కూడా పరిశీలించారు. ఆయకట్టుదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఇరిగేషన్ అధికారులు చెరువులోకి ఎలాంటి ముప్పు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ చెరువులే కాకుండా మండలంలోని అన్ని చెరువులను కూడా ఒకసారి పరిశీలించాలని ఆయన కోరారు. ఆయన వెంట రైతులు కుమ్మరి లింగం, వజ్జే పల్లి మల్లయ్య, భాస్కరరావు, గౌతంరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకి స్ఫూర్తిగా నిలుస్తున్న బిజెపినేత గొట్టిముక్కుల

### ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :**


పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రజాధారణ పొందారని ఆయన అభిమానులు, బిజెపి కార్యకర్తలు పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు రేండ్ల వేణు,లింగంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, జీఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో 12ఏళ్ళుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. బిజెపి పార్టీ ఇచ్చే ఆందోళన, నిర్మాణాత్మక కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతూ, నూతన కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనేకమంది యువకులను పార్టీలో చేరేవిధంగా ఆయన కృషి చేస్తున్నరని వివరించారు. భవిశ్యత్తులో అనేక ఉన్నత పదవులను అధిరోహించి దేశంకోసం ధర్మంకోసం పనిచేసే శక్తిని ప్రసాదించాలని కోరారు. రక్తదానంలో 30మంది కార్యకర్తలు రక్తాన్ని దానం చేశారు, అదేవిధంగా జెండాకూడలిలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో నాయకులు బాల్ల ప్రశాంత్, గజ్జెల శ్రీనివాస్, భానుప్రకాష్, వేణుగోపాల్, కోతుల సంజీవ్, సొన్నాయిలెంకం రాజ్, అఖిల్, బన్నీ, వంశీ, తిరుపతి, చింటూ, ప్రశాంత్, వేణు, అక్షయ్,తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తుల నుండి ప్రాణ భయం

## ఐటిఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రెడ్డి



**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణం శాంతినగర్ నగర్ లో తాము కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐటీఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతినగర్ లో గతంలోనే డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు వారి స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే పట్టణానికి చెందిన రాంసింగ్, అతని కుటుంబీకులు, అనుచరులు ఆభూములు మావెనంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ స్వంత స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇస్తే కూరగాయలు దుకాణం ఏర్పాటు చేసుకోగా రాంసింగ్ అడ్డుకున్నాడని వాపోయారు. ప్లాట్ కొన్న వ్యక్తి ఖాళీగా ఉంచితే ఆభూమి మాదేనని అడ్డుపడుతున్నారని గోడు వెళ్లబోసుకున్నారు. ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుండి మాకు రక్షణ కల్పించి కష్టపడి కొనుక్కున్న ప్లాట్లలో నిర్మాణాలకు అడ్డుపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆయన వెంట జి. క్రిష్ణారెడ్డి ఉన్నారు.



# ఎం పీ డి వో కార్యాలయంలో ఆధార్ అప్డేషన్

ఎలిగేడు,ఆగస్టు 21(జనంసాక్షి) : మండల కేంద్రము లో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆధార్ అప్డేషన్ ( ఆధార్ మార్పులు/ చేర్పులు) సౌకర్యం ఉంటుందని ఎం పీ డి వో భాస్కర్ రావు తెలిపారు. ఈ సౌకర్యం శనివారం వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలి అనుకునే గ్రామ ప్రజలు ఎం పీ డి వో కార్యాలయం కు వచ్చి ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలి అని తెలిపారు.

# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

## ము.కా.స రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రావు



**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాధ్యునిగా, అమెరిశెట్టి రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాధ్యునిగా, మచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాధ్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. సమావేశములో ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

# భారీ వినాయక ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ పెద్ద స్తంభాల ఏర్పాటు

## డి ఈ విజయ సారది

**గాంధారి ఆగస్టు 21 (జనంసాక్షి)** గాంధారి, లింగంపేట్ టౌన్ లో వినాయక చవితి పండగ పురాష్కరించుకొని విద్యుత్ శాఖవారు ముందస్తు ఏర్పాట్లు చెప్పట్టారు ఎల్లారెడ్డి డి ఈ వై. విజయసారథి, ఏ డి ఈ చికోటి మల్లేశం, పర్యవేక్షణలో లింగంపేట్ టౌన్ లో గల లో హైట్ తక్కువ ఎత్తులో గల స్థంబాలను గుర్తించి వాటి స్థానంలో 9.1 మీటర్ ఎత్తు మరియు 11 మీటర్ ఎత్తు గల పొల్లు వేసి పైకి జరిపారు. గణేష్ మండప నిర్వాహకులు తక్కువ ఎత్తులో స్థంబాలను గుర్తించిన మా సిబ్బందికి తెలియచేయాలనీ తెలిపారు. స్వతగా చేతులతో కర్రలతో విద్యుత్ వైర్లను తకారాదని, గణేష్ మండపల వద్ద ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వైర్లనే వాడాలని, విద్యుత్ వైర్లకింద మండపలు పెట్టారదని తెలిపారు. అలాగే గణేష్ పండగ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద పోతంగల్ గ్రామంలో లో వాల్టెజ్ సమస్య గుర్తించి అదనపు 25 కెవిఎ నియంత్రిక ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి ఈ వై. విజయ సారధి, ఏ డి ఈ చికోటి మల్లేశం, ఏఈ పి. లక్ష్మయ్య, ఏఈ సాయినాథ్, లైన్ మెన్ వాహిద్, లైన్ ఇన్స్పెక్టర్ చందర్ లైన్ మాన్ తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.



# అక్రమంగా మొరం, తరలిస్తున్న జెసిబిలను సీజ్ చేసిన మైనింగ్ అధికారులు

◆ దొంగ చాటుగా దందా,గుట్టలను మాయం చేస్తున్నారు ◆ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా మట్టి తరలించి విక్రయిస్తున్నారు ◆ పక్క సమాచారంతో పట్టుకున్న మైనింగ్ సిబ్బంది ◆మొరం మాఫియా కు కేరాఫ్ అడ్రస్ గా తురకల మద్దికుంట





పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలోని ఏనా బోర్ల గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న పక్క సమాచారం అందుకున్న మైనింగ్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకోగానే మొరం తరలించే వ్యక్తులు జెసిబిలను వదిలేసి పరారయ్యారు తర్వాత ఎవరి ఆ జెసిబి లు అని అధికారులు ఆరా తీశాక గత్యంతరం లేక అక్కడకు వచ్చిన ఓనర్లు జెసిబి లో డీజిల్ లేదు అంటూ అధికారు లకు జెసిబి ఓనర్లు రెండు గంటలసేపు చుక్కలు చూపించారు నానా తంటాలు పడి అధికారులు చివరికి రెండు జెసిబిలను సీజ్ చేసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా దందా జరుపుతున్నారని కాచాపూర్ , తురకల మద్దికుంట గ్రామస్తులు.మొరం మాఫియా కు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి ఆర్ఐ వెంకటగిరి పాల్గొన్నారు.